క్లుప్తంగా

డిండి తహసీల్దార్‌గా ఎన్.తిరుపతయ్య



డిండి : మండల నూతన తహసీల్దార్‌గా నాదెళ్ల తిరుపతయ్య శనివారం భాధ్యతలు స్వీకరించారు. నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్. తిరుపతయ్య బదిలీపై డిండికి వచ్చారు. దీంతో ఎఫ్‌ఏసీ తహసీల్దార్‌గా ఇదే కార్యాలయంలో పని చేసిన చంద్రశేఖర్ యథావిధిగా డిప్యూటీ తహసీల్దార్‌గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎన్. తిరుపతయ్య మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకోవడానికి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు దళారులను ఆశ్రయించకుండా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ మండలం కట్టకొమ్ముతండా సర్పంచ్ శివయ్య అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ మిత్ర ఆధ్వర్యంలో తండాలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉచితంగా 75మందికి పరీక్షలు నిర్వహించగా పలువురికి చుక్కల మందులు అందించినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలువేరు శ్రీనివాసులు, చంద్రమౌళి, కృష్ణాచారి, మాకం మహేష్, చేరిపల్లి జయలక్ష్మీ పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

దేవరకొండ : బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో శనివారం దేవరకొండలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమం ద్వారా 18 పైచిలుకు చేతి వృత్తి బీసీ కులాలకు చేయూతనందిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోదీదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణదాసు ఛండీశ్వర్, గుండాల అంజయ్య, వస్కుల సుధాకర్, రెడ్డి శంకర్, తిరుపతిగౌడ్, సహదేవ్, భాస్కర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సహకరించాలి

మిర్యాలగూడ అర్బన్ : వినాయక చవితి సందర్భంగా ట్రాఫిక్‌కు సమస్య తలెత్తకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ ఎస్‌ఐ మోహన్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రధాన రోడ్డులో వినాయక విగ్రహాలు, పలు పూజా సామగ్రి విక్రయించే వారికి ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ క్రాంతి, కోడిరెక్క కిరణ్‌కుమార్, హాజీబాబ, వ్యాపారులు బూపాల్, రవి, జీతు, అజాద్ తదితరులున్నారు.

'అసత్య ఆరోపణలు మానుకోవాలి'

వేములపల్లి : రెండో విడత గొర్రెల పంపిణీ విషయంలో బీఆర్‌ఎస్‌పై సీపీఎం నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు మద్దె యాదగిరి అన్నారు. శనివారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో యాదవసంఘం సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సైదులు, యాదగిరి, బారి నాగరాజు, వెంకన్న, లింగయ్య, గంగరాజు, హరీష్, సింహాద్రి పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం

పెద్దవూర : ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు దాతలు చేస్తున్న సాయం అభినందనీయమని స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం జార్జ్ అన్నారు. శనివారం మండలంలోని చలకుర్తి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కాకుమాను సహదేవి మామ వేల్పుల దాసు జ్ఞాపకార్థంగా ఆ పాఠశాల విద్యార్థులకు రూ. 10వేల విలువ చేసే క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదా నాయక్, రేణుక, జెస్సిక, శ్యాం, ఉమామహేశ్వరీ, నారాయణరెడ్డి, షాబుద్దీన్, శాంత, విజయ నిర్మల, మౌనిక, మౌసమి పాల్గొన్నారు.

పల్‌రెడ్డి నర్సింహారెడ్డికి సన్మానం

నిడమనూరు : నిడమనూరు ప్రభుత్వ పాఠశాలలో శనివారం పల్‌రెడ్డి ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పల్‌రెడ్డి నరింహారెడ్డిని సన్మానించారు. పాఠశాలలకు గతేడాది ఒకిరికి, ఈ విద్యాసంవత్సరం ఇద్దరు వలంటీర్లను ఏర్పాటు చేసేందుకు నిధులు సమకూర్చని, విద్యార్థులకు రూ.25వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను అందించారని తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

పెద్దవూర : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, పులిచర్ల, గర్నెకుంట, పెద్దగూడెం పాఠశాలల్లోని 75 మంది నాల్గో తరగతి విద్యార్థులకు గురుకుల స్టడీ మెటీరియల్‌ను పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎం కుంభ పార్వతి, వెంకటరమణ పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి

- ఎమ్మెల్యే నోముల భగత్
- టాస్క్ ఆధ్వర్యంలో మెగా జాబ్ ఫెయిర్
- 1700 మంది అభ్యర్థులు హాజరు
- 20 కంపెనీల్లో 700 మంది ఎంపిక



అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తున్న కంపెనీల ప్రతినిధులు



గులాబీ కండువా పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా : యువత వచ్చిన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటనే మెరుగైన భవిష్యత్ ఉంటుందని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సాగర్ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీనరసింహ గార్డెన్‌లో తెలంగాణ అకాడమీ అండ్ స్కిల్ నాలెడ్జ్ (టాస్క్) వారు ఏర్పాటు చేసిన మెగా జాబ్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నైపుణ్యం కలిగి ఉన్నప్పుడే ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాష్ట్రానికి వేలాది పరిశ్రమలు వచ్చాయని గుర్తు చేశారు. ప్రైవేట్ రంగ సంస్థల్లో 15 లక్షల మందికిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కే దక్కిందన్నారు. ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగంలో చేరితే క్రమశిక్షణ, పనిపట్ల అంకితభావం కలుగుతోందని నాన్న నోముల నర్సింహయ్య చెప్పిన విజ్ఞప్తి మేరకు తాను ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగంలో చేరానన్నారు. జాబ్ మేళాలో తన తండ్రిని తలుచుకొని భావోద్వేగానికి గురై ఎమ్మెల్యే కంటతడి పెట్టారు.

భారీగా తరలివచ్చిన యువత..

ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో టాస్క్ వారు ఏర్పాటు చేసిన మెగా జాబ్ ఫెయిర్‌లో పాల్గొనేందుకు సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా యువత భారీగా తరలి వచ్చారు. ఉదయం 9గంటల నుంచే అభ్యర్థులు బారులు దీరగా సాయంత్రం 5 గంటల వరకు 20 కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారు. 1700 మంది ఇంటర్వ్యూకు హాజరుకాగా 700 మందిని ఎంపిక చేసుకున్నట్లు టాస్క్ డైరెక్టర్ ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, జటావత్ రవినాయక్, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, ఎంపీటీసీ ఊర్లగొండ వెంకటయ్య, నిడమనూరు ఎంపీపీ సలహాదారు బొల్లం రవి, డైరెక్టర్లు సురభి రాంబాబు, పాదిల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మమ్మ, కోఆప్షన్ సభ్యుడు డోమినిక్, షేక్ సలీంఅన్వర్, సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

హాలియా : బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిడమనూరు మండలంలోని ఊట్కూర్ గ్రామానికి చెందిన మాజీ విద్యాకమిటీ చైర్మన్ నర్సింగ్ ముత్తయ్యతో పాటు మరికొంత మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ పార్టీలో చేరిన వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ నర్సింగ్ లచ్చయ్య గౌడ్, మూరేపల్లి సర్పంచ్ సంకూరి రాంబాబు, సామ వెంకట్రాములు, ఎలిజాల యాదయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ఎమ్మెల్సీ కవితపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ చేసిన వ్యాఖ్యలు సరికావని దేవకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ నాయకుడైన నారాయణ మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం అంటే నారాయణకు గౌరవం లేదా అని ఆయన ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ తిరస్కరిస్తే కాంగ్రెస్ పొత్తు కోసం వెంపర్లాడుతున్న కమ్యూనిస్టులు బీఆర్‌ఎస్ నాయకులపై విమర్శలు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిండి ఎంపీపీ మాధవరం సునీత, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, కేతావత్‌బాలు, సుభాష్, బొడ్డు గోపాల్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన పలువురు దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పలువురు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, టీవీఎన్ రెడ్డి, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, దశరథ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి

చందంపేట : బీఆర్‌ఎస్ సర్కార్‌తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం నేరెడుగొమ్ము మండలంలోని పందిరిగుండుతండా, గుర్రపుతండాలలో 'మన ఊరు - మన బడి' కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, మౌలిక సదుపాయాలు, శ్మశానవాటికలు, డంపింగ్ యార్డు, సీసీ రోడ్లు వసతులు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, జెడ్పీటీసీ బాలు, వైస్ ఎంపీపీ ముత్యాలమ్మ, పీఏసీఎస్ చైర్మన్ చిన బాలయ్య, కృష్ణయ్య, ఎంపీటీసీ సరోజ ఉన్నారు.

ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుందాం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ : అంగన్‌వాడీల సమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీలు శాంతియుతంగా చేపట్టిన సమ్మె ఉధృతం కాకముందే ప్రభుత్వం సమస్య పరిష్కరించాలని, లేకుంటే ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుందామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (ఏఐటీయూసీ, సీఐటీయూ) అనుబంధ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీల సమ్మెనుద్దేశించి జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో ఇతర సిబ్బంది తో అంగన్‌వాడీ కేంద్రాలు తెరుస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో కేంద్రాల తాళాలు పగుల కొట్టడం ఎంత వరకు సమంజసం అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నేత డబ్బికార్ మల్లేష్, సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, దయానంద్ ఎండీ సయిద్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి, ప్రమీల, తూడి అరుణ, జూలకంటి మల్లేశ్వరీ, రాణీ, లక్ష్మి, కవిత, రాధాబయ్, విజయ, గడ్డం కవిత, రాణి, ఝాన్సీరాణి, నాగమణి తదితరులున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పట్టవా?

హాలియా : అంగన్‌వాడీ ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కోసం ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని బీజేపీ నాయకురాలు కంకనాల నివేదితరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఉద్యోగులతో కలిసి ఆమె మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, నాయకులు మణెమ్మ, యాదమ్మ, వసుంధర, ఎల్లమ్మ, ప్రేమలత, శాంతమ్మ, శ్రీదేవి, నీలా, రజిత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తిదాయకం



త్రిపురారం : సాయుధ పోరాట వారోత్సవాల్లో పాల్గొన్న ఎంసీపీఐయూ నాయకులు

త్రిపురారం : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని ఎంసీపీఐయూ నాగార్జునసాగర్ డివిజన్ కార్యదర్శి పోతుగంటి కాశీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంసీపీఐయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి సాయుధ పోరాట యోధులను స్మరించుకుంటూ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వసుకుల మట్టయ్య, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి పైదమ్మ, గోపీ, మోహన్ నాయక్, కిరణ్, జ్యోతి, మారయ్య, వీరయ్య, గురువయ్య, వేణు, పాల్వాయి, శ్రీను, అరుణ్, మౌనికవ యాదమ్మ రఘుపతి తధితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వీరుల త్యాగాలు చిరస్మరణీయం

మాడుగులపల్లి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల త్యాగాలు చిరస్మరణీయమని సీపీఎం మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ అన్నారు. సాయుధ పోరాట అమరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో అమరులకు నివాళులర్పించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్‌రెడ్డి, కృష్ణయ్య, మల్లారెడ్డి, ఎల్లయ్య, వెంకన్న, రాంబాబు, విద్యాసాగర్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యం

హాలియా : బహుజనులందరూ రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని సాగర్ బీఎస్పీ ఇన్‌చార్జ్ ఆదిమళ్ల వెంకటేశ్ అన్నారు. బహుజన సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శనివారం మండలంలోని యాచారం, అన్నారం, ముక్కమాల, వెంకటాద్రి పాలెం, కొనసలమర్రి, మారేపల్లి గ్రామాల్లో బహుజన చైతన్య సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదల అభ్యున్నతే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ ముందుకు సాగుతోందన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో వచ్చే 7న హాలియా పట్టణంలో నిర్వహించ నున్న బహుజన సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, బైరాగి విజయ, మధు, ముత్యాలు, రమేష్, సత్య నారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో రోగనిరోధక శక్తి పెరుగుదల



అడవిదేవుపల్లి : గర్భిణులకు సీమంతం చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది, ఎంపీపీ

మిర్యాలగూడ : పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలను తాగించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్య అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం 1, 2లలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సబితా, దుర్గమ్మ, చంద్రకళ, స్టాఫ్ నర్సు మాధవి, ఆశవర్కర్లు ధనమ్మ, హుస్సేనమ్మ, గర్భిణులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అడవిదేవులపల్లి : ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీపీ బాలాజీనాయక్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతం చేశారు. దామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ చంద్రకళ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మర్రెడ్డి, మంగమ్మ, సర్పంచ్‌లు బిమానాయక్, సైదమ్మ, ఎంపీడీఓ షరీఫ్, మెడికల్ ఆఫీసర్ నిపున్, వెంకట్రాంనాయక్, నాగమణి, రమణి, గర్భిణులు, బాలింతలు, పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి



త్రిపురారం : ఎంపీడీఓ అలివేలు మంగమ్మకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మాడుగులపల్లి : తమ పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ జితేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీపీ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు నరసయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు జానయ్య, రాజశేఖర్‌రెడ్డి, వెంకటయ్య, రవి, సీఐటీయూ మండల కన్వీనర్ కోడిరెక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : పంచాయతీ కార్మికులకు అందాల్సిన పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎంపీడీఓ అలివేలు మంగమ్మకు పంచాయతీ కార్మికులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గ్రామ స్థాయిలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయ లోపం వల్ల కార్మికుల వేతనాల్లో జాప్యం జరుతుందని ప్రభుత్వం గుర్తించి సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవోజు సురేష్, వెంకన్న, అల్లాడి శ్రీను, పడిశల ముత్తమ్మ, మేకల సైదులు, హర్షా, పెంటయ్య, నాగరాజు, శ్రీనివాస్, మహేష్, ఎల్లయ్య, సైదమ్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ



తిరుమలగిరి : ముస్కు నర్సింహారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని బోయగూడెం గ్రామానికి చెందిన కట్ట సత్యంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆ గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సత్యంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన ముస్కు నర్సింహారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట తిరుమలగిరి ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, నాయకులు సుందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, సర్పంచులు శ్రవణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పమ్మి జనార్థన్‌రెడ్డి, గాలి ప్రభాకర్ రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యం



ట్రస్టు అందజేసిన బెంచీలలో కూర్చున్న విద్యార్థులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మారుమూల తండాల్లోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా నాట్కో ట్రస్ట్ వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ ట్రస్ట్ ప్రతినిధి జీఎల్‌ఎన్ రావు అన్నారు. శనివారం మండలంలోని జమ్మన కోట, జాల్‌తండా, చింతలపాలెం ప్రాథమిక పాఠశాలలకు నాట్కోట్రస్టు ఆధ్వర్యంలో డెస్క్ బెంచీలను అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రతినిధులను పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు భాస్కర్‌గౌడ్, కేపీ వెంటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మట్టివిగ్రహాలనే పూజించాలి



మిర్యాలగూడ టౌన్ : మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : రసాయన విగ్రహాలతో నీరు కలుషితమవుతుందని, మట్టి విగ్రహాలనే పూజించాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శనివారం పట్టణంలోని హనుమాన్‌పేటలో సీఎంఆర్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి సహకారంతో వార్డు ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు. అదే విధంగా కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యాం మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు, డీఎస్‌పి వెంకటగిరిలకు కూడా మట్టి విగ్రహాలను అందజేశారు.

మున్సిపాలిటీలో మట్టి విగ్రహాలు పంపిణీ

ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆ శాఖ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీ మూడో వార్డులో కౌన్సిలర్ శిరీషామోహన్‌నాయక్ మట్టి వినాయక విగ్రహాలను శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భవాని నవరత్నకుమారి, లక్ష్మీ, నర్సింహారావు(చిన్ని)మధుసూధన్, సూర్య, లక్ష్మణ్, అనిల్‌కుమార్, నాగమ్మ, లక్ష్మమ్మ, రాములు మున్సిపాలిటీ సిబ్బంది నిరంజన్, రామారావు, శివ పాల్గొన్నారు.

నిడమనూరు : నిడమనూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. సోమవారం వినాయక చవితి సందర్భంగా అందరూ పర్యావరణపరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన విగ్రహాలనే వినియోగించాలని కోరారు.

మిర్యాలగూడ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ గణపతిని పూజించాలని డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో మట్టి గణపతి విగ్రహాలను ఆయన పంపిణీ చేసి మట్లాడారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలతో పూజించడం వల్ల నీళ్లు కలుషితమై పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందన్నారు.

కొండమల్లేపల్లి : ఈనెల 18న వినాయక చవిత సందర్భంగా గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు నవరాత్రి ఉత్సవాలకు మండపాలను సిద్ధం చేస్తున్నారు. దీంతో కొండమల్లేపల్లిలో గణనాథుల విగ్రహాల కొనుగోళ్లతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటికే కొండమల్లేపల్లిలో భారీ గణనాథుల విగ్రహాల కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు మొదలుకానుండడంతో మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

ఉపాధి పనులు పూర్తిచేయాలి

మిర్యాలగూడ : మండలంలో ఆయా గ్రామాల్లో నిర్వహించే ఉపాధి హామీ పనులు వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సోషల్ ఆడిట్‌లో వచ్చిన అభ్యంతరాలకు, ఆధారాలతో సమాధానాలు చూపి 15రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చందంపేట : నేపాల్ రాజధాని కాట్మాండ్‌లో అక్టోబర్ 6 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే అంతర్జాతీయ వీల్ చైర్ క్రికెట్ పోటీలకు భారత దేశం తరపున చందంపేట మండలంలోని గన్నెర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్మతండాకు చెందిన రమావత్ కోటేశ్ పోటీల్లో పాల్గొనేందుకు దాతల సాయం కోరాడు. ఈ మేరకు స్పందించిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మర్ల శ్రీశైలంయాదవ్ శనివారం రూ.15వేల ఆర్థికసాయం అందజేశాడు. దేశం తరపున పాల్గొని విజయం సాధించి మంచి పేరు ప్రాఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించాడు.

నర్సమ్మ మృతి బాధాకరం

చందంపేట : మండలంలోని ముడుదండ్ల గ్రామానికి చెందిన నర్సమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట జక్కుల మున్నయ్య, శ్రీను, అనీల్, వెంకటేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలను సాధించాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శనివారం పట్టణంలోని తాళ్లగడ్డలో జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయ్‌కుమార్ జ్ఞాపకార్థంగా స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్స్, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఇస్మాయిల్, ఉబ్బపల్లి వేణు, బాసాని గిరి, బంటు చిన్నా, మందడి శ్రీధర్‌రెడ్డి, బంటు సైదులు, మేకల శ్రీనివాస్, ఎస్‌కె ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

సంపు నిర్మాణ పనులకు శంకుస్థాపన

అడవిదేవులపల్లి : మండలంలోని బంగారికుంట తండా పంచాయతీ పరిధి చింతచెట్టు తండాలో స్థానిక ఎమ్మెల్యే భాస్కర్‌రావు నిధులు రూ.13లక్షల చేపడుతున్న మంచినీటి సంపు నిర్మాణ పనులకు ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్; జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్‌లు శనివారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. తండాలో కొద్ది రోజులగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ఈ సంపు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుర్ర సుజాత, బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, ఎంపీటీ కుర్ర కాంతి కృష్ణకాంత్, మిషన్ భగీరథ ఏఈ జయంత్‌రెడ్డి, కరెంతోడు రవి, నేనావత్ శ్రీను, ఆజ్మీర శ్రీను, గోల, హరి, మునీ, పూర్య, చింటూ, సేవ, స్వామి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



దేవరకొండ : మాట్లాడుతున్న సహదేవుడు

దేవరకొండ : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోతెం సహదేవుడు అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోరుతూ దేవరకొండలో చేపట్టిన రిలే దీక్ష శనివారం మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29ఏళ్లుగా వర్గీకరణ బిల్లుకు మద్దతు పలికే రాజకీయ పార్టీలు ప్రధానమంత్రికి లేఖలు రాసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ దీక్షకు పలువురు విద్యార్థులు మద్ధతు ప్రకటించారు. ఎంఎస్‌ఎఫ్ నాగరాజు పాల్గొన్నారు.

హాలియా : ఈనెల 18 నుంచి నిర్వహించనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మడుపు శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హాలియాలో చేపట్టిన రిలే దీక్షలు శనివారం నాలుగో రోజుకు చేరాయి. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ అనుముల మండల ఇన్‌చార్జ్ గార్లపాటి ప్రసాద్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన దీక్షలో నాయకులు ఇరిగి పెద్దులు, మడుపు సూరయ్య మాదిగ, ఊర మహేష్, ఉపేందర్, భాష, నాగయ్య, మహేష్, నరేందర్, నాగరాజు, ఉన్నారు.

పెళ్లికి నిరాకరించిన ప్రియుడు.. వివాహిత ధర్నా



వేములపల్లి : తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి తన ప్రియుడు మోసం చేశాడంటూ వివాహిత రోడ్డుపై ధర్నా చేపట్టింది. ఈ ఘటన వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన తరికొప్పుల శిరీష, ఆమనగల్లుకు చెందిన మహేష్ గత ఆరేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ విషయం శిరీష ఇంట్లో తెలియడంతో ఐదేళ్ల క్రితం ఆమెకు కుటుంబ సభ్యులు వేరే వ్యక్తితో వివాహం చేశారు. అయినప్పటికీ శిరీష, మహేష్ మధ్య ప్రేమ కొనసాగుతూనే వచ్చింది. శిరీష విడాకులు తీసుకుంటే తాను వివాహం చేసుకుంటానని చెప్పడంతో ఆమె తన భర్త నుంచి విడిపోయి దూరంగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఆమెతో పెళ్లికి మహేష్ నిరాకరిస్తున్నాడు. ఈ విషయమై పెద్ద మనుషులను ఆశ్రయించినప్పటికీ పట్టించుకోకపోవడంతో శనివారం మహేష్ స్వగ్రామమైన ఆమనగల్లుకు శిరీష చేరుకొని తనను పెళ్లి చేసుకోవాలని భీమారం-సూర్యాపేట రహదారిపై ధర్నా చేపట్టింది. అయితే శిరీష తన భర్తతో లీగల్‌గా విడాకులు తీసుకోలేదని, ఆమెకు మూడేళ్ల వయస్సు గల కుమారుడు ఉన్నట్లు తెలిసింది.